# పులి-బెబ్బులి నాటకం పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



జాతీయ తెలుగు దినపత్రిక

**ప్రజాజ్యోతి**

ప్రతి అక్షరం ప్రజల కోసం

**ఖమ్మం**

శనివారం | 8 | మార్చి | 2025 | పేజీలు : 6

## అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతతో

# ఇందిరమ్మ పాలన

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

- **రాబోయే 10 రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత పంపిణి పూర్తి**
- **మార్చి నెలాఖరు నాటికి అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాం**
- **కూసుమంచి మండలంలో పర్యటించి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ, పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి**







కూసుమంచి మార్చి 7 ప్రజా జ్యోతి

అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతతో ఇందిరమ్మ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి మండలంలో పర్యటించారు. ముందుగా కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి కూసుమంచి మండలానికి చెందిన (27) మందికి, తిరుమలాయ పాలెం మండలానికి చెందిన (52) మందికి కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవాడి ప్రభుత్వం రావాలని, ఇందిరమ్మ రాజ్యం పాలన కావాలని, అందరి దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి సరిగ్గా 15 నెలలు పూర్తయిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సాధ్యమైనంత మేరకు కొన్ని పూర్తి చేశామని అన్నారు. ప్రతి మండలంలోని ఒక గ్రామంలో పైలట్ ప్రాజెక్టు క్రింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే మిగతా 2 లో..

# పరవళ్ళు తొక్కిన గోదావరి జలాలు

- **81,819 ఎకరాల ఆయకట్టుకు అందనున్న సాగునీరు**
- **గోదావరి కృష్ణా జలాల కలయిక దగ్గర రైతుల సందడి**
- **ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రాగమయి**



## ప్రభుత్వ కార్యక్రమాలను పటిష్టంగా

# అమలు చేయాలి

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

- **పంటలు ఎండిపోకుండా ప్రణాళికాబద్ధంగా సాగునీటి సరఫరా చేయాలి**
- **నీటిపారుదల శాఖకు సంబంధించి మంజూరైన పనులను గ్రౌండ్ చేయాలి**
- **రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి**
- **మద్దులపల్లి మార్కెట్ రోడ్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి**
- **ప్రత్యేక కార్యాచరణతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించాలి**
- **కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తో కలిసి సంబంధిత అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించిన మంత్రి పొంగులేటి**

కూసుమంచి మార్చి 7 ప్రజా జ్యోతి

ప్రభుత్వ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి సాగు, త్రాగునీటి సరఫరా, మున్నేరు మిగతా 2 లో..



# ప్రభుత్వ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలి

రిటైనింగు వాల్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రోడ్డు మరమ్మతు, అభివృద్ధి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూఖమ్మం జిల్లాలో రైతులు వేసిన పంటలో ఒక్క ఎకరం కూడా ఎండి పోవద్దని, పంట పొలాలకు అవసరమైన నీరు ప్రణాళికాబద్ధంగా రైతులకు అందించాలని అన్నారు. నాగార్జున సాగర్, పాలేరు రిజర్వాయర్లలో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని మంత్రి ఆదేశించారు.

నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, నీరు వృధా కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. సాగునీరు విడుదల షెడ్యూల్ రైతులకు సమాచారం అందించాలని అన్నారు. భక్త రామదాసు, సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి పాలేరు నియోజకవర్గంలో భూసేకరణ పెండింగ్ బిల్లుల సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో మంజూరైన చెక్ డ్యాంలకు ప్రతిపాదనలు తయారు చేసి యూ.టి. ల నిర్మాణానికి టెండర్లు పిలవాలని మంత్రి ఆదేశించారు. నీటిపారుదల శాఖకు సంబంధించి పనులు గ్రౌండింగ్ అయ్యేలా కార్యాచరణ చేపట్టాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి 176 ఎకరాల భూమి సేకరించాల్సి ఉందని, భూములు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూమిని ఇచ్చి, భూసేకరణ చేసేలా అధికారులు రైతులతో చర్చలు జరపాలని అన్నారు. భూనిర్వాసితులకు అభివృద్ధి చేసిన భూములు ప్రత్యామ్నాయంగా అందించి త్వరగా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ చేయాలని మంత్రి సూచించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి పనుల పురోగతిపై రోజువారి నివేదిక అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

రిటైనింగ్ నిర్మాణ పురోగతిని ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎప్పటికప్పుడు నిర్మాణ అప్డేట్స్ తనకు అందజేయాలని మంత్రి అన్నారు. మున్నేరు నదికి నిర్మించాల్సిన 17 కిలోమీటర్ల రిటైనింగ్ వాల్ లో 7 కిలోమీటర్ల మేర ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, ప్రస్తుతం ఇక్కడ పనులు లక్ష్యాల మేరకు వేగంగా జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు.

మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి త్రాగునీటి సరఫరా ఇబ్బందులను పరిశీలించి క్షేత్ర వాస్తవిక నివేదిక అందించాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ఒక్క గ్రామంలో కూడా త్రాగునీటి ఇబ్బంది ఉందని వార్త రావద్దని, మిషన్ భగీరథ ద్వారా లేదా స్థానిక వనరుల ద్వారా త్రాగునీటి సరఫరా పటిష్టంగా అందేలా కార్యాచరణ అమలు చేయాలని మంత్రి అన్నారు. మద్దులపల్లి మార్కెట్ రోడ్డు అభివృద్ధి కోసం అవసరమైన భూసేకరణ త్వరగా పూర్తిచేసి రోడ్లు భవనాల శాఖ అధికారులకు సదరు భూమి అప్పగించాలని మంత్రి తెలిపారు. రోడ్డు నిర్మాణంలో ఎక్కడైనా పేదలు ఇండ్లు కోల్పోతే వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మంజూరు చేయాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ పరిధిలో వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల శాశ్వత మరమ్మత్తులు టెండర్లు చేపట్టి పనులు ప్రారంభించాలని అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించేలా కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించలేని పేదలు ఎవరైనా ఉంటే వారికి చేయూత నిచ్చి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, వివిధ శాఖల ఇఇ లు యుగంధర్, అనన్య, పుష్పలత, వాణిశ్రీ, డిఇ లు, ఏఇలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతతో ఇందిరమ్మ పాలన

10 రోజులలో ఇందిరమ్మ మొదటి విడత పంపిణి పూర్తి చేస్తామని అన్నారు. మార్చి నెలాఖరు నాటికి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని మంత్రి తెలిపారు. మహిళలకు భరోసా కల్పించే విధంగా ప్రజా ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. మహిళలకు ప్రయోజనం చేకూర్చేలా ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేని కారణంగా తులం బంగారం కొద్దిగా సమయం పడుతుందని, అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యత కల్పిస్తు పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తూ, రైతులకు, మహిళలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల కాలంలోనే దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా 55 వేల 562 ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. పేదలకు మంచి జరిగే కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో దేవుని దయతో ఇచ్చిన ప్రతి హామీ ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.

అనంతరం కూసుమంచి మండలం తుర్కగూడెం లో ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు 20 లక్షలతో, కేశవపురం గ్రామంలో 10 లక్షలతో, గోపాలరావు పేట (జీళ్ల చెరువు జి.పి)లో ఎం.జి.ఎన్.ఆర్.ఈ. జి.ఎస్. నిధులు 10.4 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, జెడ్పీపి నిధులు 9 లక్షలతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పరవళ్ళు తొక్కిన గోదావరి జలాలు

కల్లూరు మార్చి 07(ప్రజా జ్యోతి)

: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టుదలతో ఆయన జీవితకాల స్వప్నం సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయడంతో ఖమ్మం జిల్లా రైతుల ఆనందానికి అవధులు లేవని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి అన్నారు. శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గంలో కల్లూరు మండలం కప్పల బంధం గ్రామానికి ఆనుకొని ఉన్న నాగార్జున సాగర్ కాలువ రెగ్యులేటర్ వద్ద సీతారామ ప్రాజెక్ట్ ద్వారా కృష్ణ,గోదావరి జలాలు కలిసే చోట ప్రత్యేక పూజా కార్యక్రమంతో గోదావరి జలాలకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల రైతుల కల నెరవేరిందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా నాగార్జునసాగర్ కాలువకు గోదావరి నీటిని తరలించడం సత్తుపల్లి నియోజకవర్గంలోని వేంసూరు, పెనుబల్లి,కల్లూరు,తల్లాడ,మధిర ప్రాంతాలలోని రైతులు పంటలకు నీటి ఎద్దడి ఆటంకం కలగదని అన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా సత్తుపల్లి నియోజకవర్గంలో ఆయకట్టు 81,819ఎకరాలు సాగునీరు అందుతుందని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు 21వ ప్రధాన బ్రాంచ్ కాలువ కి.మీ 55.000నుండి 101.360,వేంసూరు,పెనుబల్లి మండలాల ఆయకట్టు కింద 5733 ఎకరాలు,కల్లూరు,తల్లాడ ఆయకట్టు కింద 19159 ఎకరాలు,మధిర బ్రాంచ్ కాలువ 0.000 కి.మీ నుండి 22.750 వరకు ఆయకట్టు వ్యవసాయం భూమి

కల్లూరు,తల్లాడ మండలాలు కింద సాగు భూమి 31069 ఎకరాలు కు గోదావరి జలాలు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల తహశీల్దార్ పులి సాంబశివుడు,ఎంపీడీఓ చంద్రశేఖర్,ఎన్ ఎస్ పి



ఈ.ఈ లక్ష్మి నారాయణ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు,లక్కినేని కృష్ణ,కొండపల్లి శ్రీమన్నారాయణ,ఏనుగు సత్యం బాబు,మట్టా రామకృష్ణ,యాసా శ్రీకాంత్,తోట సుబ్బారావు, కుక్కా రానా,కర్నాటి రామకృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి,జానపాటి చిన్న వెంకటి,పుల్లాచారి మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పులి-బెబ్బులి నాటకం పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

కూసుమంచి మార్చి 7 ప్రజా జ్యోతి

కూసుమంచి మండలం, జీళ్ళచెరువు గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవం సందర్భంగా శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి యువసైన్యం ఆధ్వర్యంలో బాబూ జగజ్జీవన్ రావు యువ నాట్య కళామండలి వారిచే సగర్వంగా సమర్పించు గొప్ప సాంఘీక నాటకం పులి–బెబ్బులిపోస్టర్ ని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అవిష్కరించారు. శ్రీరామనవమి ఉత్సవాలను వైభవంగా జరుపుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదాసు. ఉపేందర్, జూకూరి గోపాల్ రావు, మంకెన. వాసు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల. సీతారాములు, డైరెక్టర్ మొక్క. ఉపేందర్ గౌడ్ నాటకం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చేపట్టిన అభివృద్ధి పనులను వానాకాలం లోపు పూర్తి చేయాలి....

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులను వానాకాలం లోపు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల, బారుగూడెంలలో పర్యటించారు. ఆరెంపుల గ్రామంలో కోటి 76 లక్షల రూపాయలతో చేపట్టిన అరెంపుల సబ్ స్టేషన్ నుండి ముత్తగూడెం, శ్రీనగర్ కాలనీ రోడ్డు వయా నల్లచెరువు బీటీరోడ్డు నిర్మాణ పనులకు, బారుగూడెంలో 30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, బారుగూడెం నుంచి పొన్నెకల్ – ఆరెంపుల రోడ్డు వరకు 72 లక్షలతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మంజూరు చేసి ప్రారంభించిన పనులను రాబోయే వానాకాలం లోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. గ్రామాలలో చేపట్టిన పనులు నాణ్యతతో ఉండాలని అన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా చిత్తశుద్ధితో ప్రజలకు ఇచ్చిన కొన్ని హామీలను అమలు చేశామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పేదల కష్టాలు తెలుసుకుని వాటిని తీర్చేందుకు పనిచేస్తుందని అన్నారు. బారుగూడెం గ్రామానికి కోటి 75 లక్షల వరకు అభివృద్ధి పనులు చేపట్టామని, పాఠశాల అభివృద్ధి, త్రాగునీటి ట్యాంక్ నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణానికి ఖర్చు చేశామని అన్నారు.

రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకం, సన్న వడ్లకు బోనస్ అమలు చేశామని, ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ క్రమ పద్ధతిన ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని మంత్రి అన్నారు .

అనంతరం మంత్రి (16) మంది డబల్ బెడ్రూం లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## త్రివేణి కి ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ వారి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

త్రివేణి పాఠశాల అత్యున్నత విద్య ప్రమాణాలతో నిర్దిష్టమైన ప్రణాళికలతో విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దడంలో మార్గ నిర్దేశకులుగా సుశిక్షితులైన అధ్యాపక బృందంతో రాణించినందుకుగాను ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఎంపికలో అత్యంత ప్రతిష్టాత్మకమైన %ఱఅసఱఖుఱ ఎతీఱశ్రీశ్రీఱఖుత్ శీశ్రీఎఎజూఱఖుస (×దీూ%) వారు 2024-2025 విద్యా సంవత్సరానికి గాను %ంఎష్ట్రశీశీశ్రీ శీట వఞఎవశ్రీశ్రీవఅఎవ ఖుఱతీఎ%తొ త్రివేణి అధ్యాపక బృందమును సముచితంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నాయుడు సత్యనారాయణ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అతిరథులు చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు.

ఇదే కార్యక్రమంలో ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ సంస్థ నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో మ్యాథ్స్ సైన్స్ విభాగాల్లో త్రివేణి విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు మ్యాథ్స్ ఒలింపియాడ్ లో ఏ.నందన్, సైన్స్ ఒలింపియాడ్ లో టి.డింపు డిస్ట్రిక్ట్ మెరిట్ అవార్డులను చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో ముఖ్య అతిధుల చేతుల మీదుగా గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి పాఠశాల విద్యార్థులు మరిన్ని పోటీ పరీక్షల్లో పాల్గొని అవార్డులను పొందాలని తద్వారా తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మార్చి 28 న పార్లమెంట్ ముందు ధర్నా ను జయప్రదం చేయండి. ఎఐటియుసి

### సంక్షేమ బోర్డు రద్దు చేసే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి. నరసింహా ధర్నా కరపత్రాల ఆవిష్కరణ

**కూసుమంచి మార్చి 07 ప్రజా జ్యోతి**

బిల్డింగ్, ఇతర నిర్మాణ రంగాల వర్కర్స్ యూనియన్ సమస్యలు పరిష్కరించాలని, డిమాండ్ చేస్తూ ఎఐటియుసి ఆధ్వర్యంలో మార్చి 28వ తేదీన నిర్వహించబోయే చలో ఢిల్లీ పార్లమెంట్ ముందు మహా ధర్నాను జయప్రదం చేయాలని, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి గుండెపంగు మల్లేష్ అన్నారు. శుక్రవారం చలో ఢిల్లీ కరపత్రాలను సీపీఐ మండల కార్యదర్శి భూక్య నరసింహ, బిల్డింగ్ వర్కర్స్ తో కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డులను రద్దు చేసే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మార్చి 28న చలో ఢిల్లీ కార్యక్రమానికి మండలం నుండి వివిధ రంగాల కార్మికులు అధిక



సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి భూక్య నరసింహ, వీరన్న, రవీందర్, బాన్షు, శ్రీకాంత్, నాగేశ్వరరావు, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ రవి అన్న ఆశయాలను కొనసాగిద్దాం

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాలేరు డివిజన్ నాయకులు చెరుకుపల్లి వీరయ్య

కూసుమంచి మార్చి 07 ప్రజా జ్యోతి

విప్లవ మేధావి ప్రతిఘటన ఉద్యమ దళపతి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవి అన్న 9వ వర్ధంతి సభను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 11న ఖమ్మం నగరంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈరోజు గోడపత్రికని కూసుమంచిలో ఆవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పాలేరు డివిజన్ నాయకులు చెరుకుపల్లి వీరయ్య మాట్లాడుతూ తిరుమలాయపాలెం పిండిపోలు గ్రామంలో పుట్టి విద్యార్థి దశలోనే ఈ దేశంలో ఉన్నటువంటి ఆర్థ వలస అర్థ భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించి ఆ స్థానంలో వ్యవసాయక విప్లవాన్ని ఇరుసుగా చేసుకుని కార్మిక వర్గ నాయకత్వాన నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని భావించి అందుకు దీర్ఘకాలిక ప్రజాయుద్ధ అందాయే సరియైన మార్గమని అది ప్రతిఘటన ఉద్యమ సిద్ధాంత అవగాహనతోనే వీలవుతుందని 1968లో అజ్ఞాతంలోకి వెళ్లాడు గోదావరి లోయ పరివాహ ప్రాంతంలో ఆత్మరక్షణ దళాలు ఏర్పాటు చేసి ఆ దళాలకు అధిపతిగా ఉంటూ పేదలకు లక్షల లక్షలాది ఎకరాలు భూములు పంచడం జరిగింది అన్నారు అంతేకాదు దేశంలో ప్రజలు ఎదుర్కొన్నటువంటి సమస్యలు పరిష్కారం కావాలంటే పార్టీకి ప్రజా సంఘాలు ఉండాలని ప్రజా సంఘాలు పెట్టి ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి విద్యా వైద్యం పంటలకు గిట్టుబాటు ధరలు ఫీజు రియంబర్స్మెంట్ కార్మిక సమస్యలు భూ సమస్యలు తాగునీటి కోసం సాగునీటి కోసం ప్రాజెక్టుల నిర్మాణం కోసం అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు రవన్న ఎంచుకున్న కర్తవ్యాన్ని పరిపూర్తి చేయటం కోసం న్యూ డెమోక్రసీ కార్యకర్తలు ముందుకు కదలాలని అలా కదిలిన రోజే ఆయనకు మన అర్పించే నిజమైన నివాళి అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ఐఎఫ్టియు నాయకులు కాంపాటి మధు, గోపి అనిల్ ,గోపే నాగన్న, వెంకటయ్య ,గోపి రమేష్ ,గోపి రవి తదితరులు పాల్గొన్నారు.



## స్టేషనరీ వితరణ



**కల్లూరు మార్చి 07(ప్రజా జ్యోతి) :**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బత్తులపల్లిలో ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ సంవత్సరం పరీక్షలకు హాజరుకాబోయే పదవ తరగతి చదువుతున్న బాల బాలికలకు తల్లి జ్ఞాపకార్థం జిల్లా అటవీ సంరక్షణ అధికారి శీలం శ్రీనివాసరావు పెన్నులు ప్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పరీక్షల్లో అత్యధిక మార్కులు సంపాదించి పాఠశాలకు, గ్రామానికి,తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని,లక్ష్యంతో పనిచేస్తే ఏదైనా ఫలిస్తుందని,ప్రతి విద్యార్థి లక్ష్యం వైపే గురిపెట్టాలని చెప్పారు. శీలం శ్రీనివాసరావు చేసిన మంచి పనిని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధు,నవీన్ కుమార్,ఆలు, పార్వతి, సీఆర్పి రాము పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

గ్రాడ్యుయేషన్ డే అనేది చిన్న పిల్లలకు పాఠశాల జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయని శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ అన్నారు. శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యతిథిగా హజరైన స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ...చిన్నారులు తమ ప్రాథమిక దశ విద్యను పూర్తి చేసి, తదుపరి దశకు దాటడం కోసం జరుపుకునే ఈ వేడుక రోజు చాలా జ్ఞాపకశక్తిని కలిగించే క్షణాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా చిన్నారులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, లక్ష్య సాధన దిశగా కృషి చేస్తారని అన్నారు .చిన్నారులకు గ్రాడ్యుయేషన్ ధృవపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ కార్పొరేటర్ల పూణే స్టడీ టూర్ లో పాల్గొన్న 48వ డివిజన్ కార్పొరేటర్,లిఎక్స్ కార్పొరేటర్ తోట దంపతులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్పొరేటర్ లకు పూణే స్టడీ టూర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. నగర మేయర్ ,మరియు కార్పొరేటర్లు పూణే నగరంలో పర్యటించి నగర అభివృద్ధి, సుందరీకరణకు చేపడుతున్న అంశాలను పరిశీలించారు. తదనంతరం ముల ముత్త నదిని పరిశీలించి మురుగునీరు శుద్ధికరణకు చేపడుతున్న చర్యలను చూసి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన డివిజన్ కార్పొరేటర్,ఎక్స్ కార్పొరేటర్ తోట దంపతులు శీలంశెట్టి దంపతులు పాల్గొనడం జరిగింది



## కూసుమంచిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు

**కూసుమంచి మార్చి 07 ప్రజా జ్యోతి**
కూసుమంచిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి రూ.5.50 కోట్లను మంజూరు చేస్తూ ఉన్నత విద్యా ప్రభుత్వ సెక్రటరీ యోగిత్ రాణా ఈ నెల 06 న ఉత్తర్వులు జారీ చేశారు. రూ.5 కోట్లను నూతన భవన నిర్మాణానికి, రూ.25 లక్షలను ల్యాబ్ పరికరాల కొనుగోలుకు, కంప్యూటర్లు, ఆఫీస్ పరికరాల కొనుగోలుకు మరో 25 లక్షలను మొత్తంగా రూ.5.50 కోట్ల నిధులను కేటాయిస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు

## ఉచిత బస్ మహిళలను కించ పర్చేలా మారింది - ఐద్వా




**కారేపల్లి, మార్చి 7, ప్రజా జ్యోతి :**
పేదలకు నిత్యావసర వస్తువులు అందించే ప్రజాపంపిణీ వ్యవస్థకు నిధులు తగ్గించి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ విమర్శించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి మండలం గాంధీనగర్‌లో ఈసం లక్ష్మి అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈసదస్సులో ఐద్వా నేత మెరుగు రమణ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య చీలికలు తేవటానికి మను ధర్మాన్ని ముందుకు తీసుకవస్తుందన్నారు. కుల, లింగ వివక్ష అంతర్భాగమైన మనుధర్మంతో తన పబ్బం గడుపుకోవాలని చూస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్ పథకం ఆహ్వానించదగినదైనా బస్ సంఖ్య పెంచకుండా మహిళలను కించపరిచేలా ఉచిత బస్ ఉందన్నారు. ప్రతి గ్రామానికి బస్‌లను నడపాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలను అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఉచిత బస్, ఉచిత కరెంట్ లను మాత్రమే అమలు చేస్తుందన్నారు. ఫాషన్ పెరేడ్ లకు మహిళ దినోత్సవం వేదుక కాకుడదని, మహిళ హక్కుల కోసం గళం విప్పేదిగా ఉండాలన్నారు. సదస్సుకుమందు గాంధీనగర్ మహిళలు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు కే.నీలిమ, బీ.అచ్చమ్మ, కే.సుజాత, జీ.జగ్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సు.

**తిరుమలాయపాలెం, మార్చి 7, ప్రజా జ్యోతి :**
తిరుమలాయపాలెం మండలం పరిధిలోని సుబ్లేడు గ్రామంలో లింకు వర్కర్ స్కీం (ఎల్ డబ్ల్యూ ఎస్ ) ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పైన కల ప్రదర్శన ఏర్పాటు చేశారు, కళాకారుల ఆటపాటలతో, హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ పైన ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా కళాకారులు ఆటపాటలతో యువతి యువకులు హెచ్ఐవి నివారణ, సుఖ వ్యాధులు అంటకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు వ్యాధిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. లింక్ వర్కర్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై ప్రతి గ్రామంలో కళజాత కార్యక్రమాలు నిర్వహించడం వలన ప్రజలకు మేలు అవుతుందని తెలిపారు. ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని, నివారణ ఒకటే మార్గం అని తెలిపారు. వ్యాధి నియంత్రణకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు, దానికి సంబధించిన పరీక్షలు నిర్వహిస్తారు, ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా మందులు తీసుకొనాలని వారు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో గంధసిరి ఉపేందర్, కళాకారులు పొల్కూరి రాము, ప్రేమా కుమారి, పల్లెసుధల శ్రీను, నరతి సత్యనారాయణ, నారాయణ, కొమ్ము రామ, తదితరులు పాల్గొన్నారు.




# అట్టడుగు వర్గాల మహిళల హక్కులు పరిరక్షించాలి.






- ప్రముఖ వైద్యురాలు యలమంచిలి నాగమణి.
- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
అట్టడుగు వర్గాల మహిళల హక్కులు పరిరక్షించబడాలని ప్రముఖ వైద్యురాలు ఎలమంచిలి నాగమణి అన్నారు. శుక్రవారం నాడు స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు వారి వారి రంగాల్లో ఏ స్థాయిలో కూడా తమ హక్కులను కోల్పోవద్దని, పరిస్థితులు అధిగమించేలా ధైర్యంతో ముందుకు సాగాలన్నారు. ఆడపిల్లలు, మహిళలపై జరిగే దురాచారాలు, గృహ హింస, లైంగిక వేధింపులు, అకృత్యాలపట్ల ఐక్యంగా పోరాడాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అణచివేత పెరిగిపోయిందని, వారి హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. రాజ్యాంగంలో మనువాదాన్ని చొప్పించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. నయా ఫాసిస్ట్ విధానాలను ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, మాచర్ల భారతి, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు బండి పద్మ, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు రమణ, పి రమ్య, నాయకులు షేక్ బేగం, అమరావతి, తదితరులు పాల్గొన్నారు

# మహిళల ముందడుగుతోనే సమానత్వం సాధికారత

## డాక్టర్ స్వర్ణ కుమారి , ఏవో తారా దేవి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
మహిళల ముందడుగుతూనే సమాజంలో మహిళలకు సమానత్వంతో పాటు వారి సాధికారత మవుతుందని ప్రముఖ స్త్రీ , ప్ర సూతి వైద్య నిపుణురాలు స్వర్ణ కుమారి , కామేపల్లి అగ్రికల్చర్ ఏవో తారా దేవి అన్నారు. శుక్రవారం స్థానిక హెూటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాలులో వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా" రాజ్యాంగం బి బహుజన మహిళలు సాధికారత" అంశంపై జరిగిన సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. తొలుత తారా దేవి మాట్లాడుతూ మహిళలు అటే చిన్న చూపుగా భావించే సమాజంలో మనం అధైర్య పడకుండా ముందుకు సాగాలని సూచించారు. స్త్రీల ఉన్నతితోనే సమాజం కూడా ఎదుగుతుందన్నారు. మనం నిర్ణయించుకున్న బాటలో మన ముందుకు సాగినప్పుడే మనకు సమానత్వం , సాధికారత లభ్యమవుతుందన్నారు. డాక్టర్ స్వర్ణ కుమారి మాట్లాడుతూ ఎలాంటి కష్టానికి నష్టానికి కుంగిపోకుండా ముందుకు సాగాలని , మహిళల్లో అత్యధిక సంఖ్యలో బడుగు బలహీన వర్గాల వారు అభివృద్ధికి అభివృద్ధికి నోచుకోలేక పోతున్నారని , వీరు చదువు , ఆరోగ్యాలపై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. నేడు యుక్త వయసు నుండి ప్రౌడ వయసు వరకు ఒక వైరస్ కారణంగా గర్భాశయ క్యాన్సర్ వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీని నివారణకు మహిళలు టీకాలు వేసుకోవాలని కోరారు. మహిళలు లేని సమాజం ఉండదని , మహిళల వల్లనే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కనుక మహిళలు ధైర్యంతో ముందు అడుగులు వేయాలని తద్వారా సమాజంలో వారికి సమానత్వం , సాధికారత సిద్ధిస్తుంది అన్నారు. వీర నారీ మనుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి అధ్యక్షత వహించి , మాట్లాడుతూ మహిళల సమగ్ర అభివృద్ధికి పాటుపడిన సావిత్రిబాయి పూలే రమాబాయి , పెల్లి లలిత వంటి వీరనారీమణుల వారి స్ఫూర్తితో వారి ఆశ య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తొలుత వీరానారీమణుల చిత్రపటాలకు పూల మాలలు వేసి , నివాళులు అర్పించారు. అనంతరం లంబాడీ హక్కుల పోరాట స మితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి ప్ర బానోతు బద్రు నాయక్ ను మహిళలు ఘనంగా సన్మానించారు. సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు బాణోతు త్రివేణి ప్రసంగించ గా కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు జ్యోతి , కార్యదర్శి స్పందన , సహాయ కార్యదర్శి విజయ , అధికార ప్రతినిధి ఝాన్సీ , జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి , సలహాదారులు లక్ష్మి , గాయకుడు ,రచయిత ఫక్రుద్దీన్ , గాయకుడు పెద్దపాక విజయ్ , ఝాన్సీ , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల నాయకులు జి. రవీందర్ , బానోతు వీరన్న , పెద్దపాక నాగభూషణం , నాగరాజు, రమేష్ , గౌరవ సలహాదారులు శ్రీదేవి , పి. రవి , భవాని , శ్రీదేవి , సరోజిని ,రమ్య , కృష్ణవేణి తదితరులు పాల్గొన గా ముఖ్య అతిథులు డా. స్వర్ణ కుమారి , తార దేవి తో పాటు ఇతర మహిళలను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి , మహిళ దినోత్సవ శుభాకాంక్షలు ప్రకటించారు.

## ప్రచారం నిర్వహిస్తున్న ధ్యాన బృంద సభ్యులు.

### ఆలోచనలు లేని స్థితిని ధ్యానం ద్వారా పొందుతాం.

కారేపల్లి, మార్చి 7, ప్రజా జ్యోతి:ఆలోచనలు లేని స్థితిని శ్వాస మీద ధ్యాస ద్వారా పొందగలుగుతామని పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీస్ మూమెంట్ జిల్లా అధ్యక్షురాలు కాటేపల్లి శైలజ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్,రామలింగాపురం, విశ్వనాథపల్లి, ప్రభుత్వ పాఠశాలలలో శు క్రవారం పర్యటించి ప్రజలకు, విద్యార్థులకు ధ్యానం చేయడం వల్ల కలిగే లాభాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరి ఇంట్లో వారు ఉంటూ ధ్యానం ఎలా సులువుగా చేయాలని విషయంపై గ్రామాలలో పర్యటించి ప్రజలకు వివరిస్తున్నట్లు చెప్పారు.ఆధ్యాత్మికత అనేది మానవుని ప్రాథమిక అవసరమన్నారు.ప్రతిరోజు కొద్దిసేపు ధ్యానం చేయడం వల్ల ఆత్మజ్ఞానం, ముక్తి,సజ్జన సాంగత్యం,సంజీవినిలా ధ్యాస పనిచేస్తుందన్నారు.ధ్యానంతో మనం మన గురించి మన ఆధ్యాత్మికత గురించి మరింతగా తెలుసుకోవచ్చన్నారు.అదేవిధంగా భావోద్వేగ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చన్నారు. మండల కన్వీనర్ ముక్క స్వరాజ్యలక్ష్మి, వైరా మండల కన్వీనర్ నల్లమోతు రమ,మండల కో కన్వీనర్ రావూరి సుజాత,సభ్యురాలు తమ్మిని జ్యోతి,బాజాల ఉష,ఈర్లాల ముత్తిలింగ,బానోతు రూప,పగడాలు పుష్ప తదితరులు పాల్గొన్నారు.



# 6 లక్షల సబ్సిడీతో సంచార చేపల విక్రయం వాహనం పంపిణీ.

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## 60 శాతం సబ్సిడీ తో ఇందిరమ్మ మహిళా శక్తి క్రింద మహిళలకు పంపిణీ




**కూసుమంచి మార్చి 07 ప్రజా జ్యోతి**

6 లక్షల సబ్సిడీ తో సంచార చేపల విక్రయం వాహనం పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మహిళా లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల విలువ గల సంచార చేపల విక్రయం వాహనాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వ్యాపార యూనిట్ లను ఏర్పాటు చేసి మహిళల స్వాలంబన దిశగా చర్యలు చేపట్టామని అన్నారు. అర్హులైన మహిళలకు 10 లక్షల రూపాయలు విలువ చేసే సంచార చేపల విక్రయం వాహనంను అందిస్తున్నామని అన్నారు. 6 లక్షల రూపాయల సబ్సిడీ, 3 లక్షల రూపాయలు లబ్దిదారుని వాటా, లక్ష రూపాయల సెర్ఫ్ బ్యాంక్ లింకేజీ రుణాలతో ఇట్టి వాహనాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇట్టి యూనిట్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

**కారేపల్లి,మార్చి 07, ప్రజా జ్యోతి:**

ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఒక్కపూట పని కల్పించాలని,జిపి కార్మికులకు ప్రభుత్వం నుంచి అందవలసిన వేతనాలను విడుదల చేసి,వారి డిమాండ్లను పరిష్కరించాలని శుక్రవారం సింగరేణి మండల జీపీ కార్మికులు మండల ఎంపీ ఓ ఎం. రవీంద్రప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి నరేంద్ర మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 12769 గ్రామ పంచాయతీలలో వివిధ రకాల పారిశుద్ధ్య పనులు చేస్తూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు సేవలందిస్తున్న పంచాయితీ కార్మికుల శ్రమను గుర్తించి ప్రభుత్వ ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా కార్మికులకు వేతనాలు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన ప్రకటన చేయడంతో పంచాయితీ కార్మికుల కుటుంబాలలో ఆనందోత్సాహాన్ని నింపింది, కానీ ఇప్పటివరకు ఆ ప్రకటన అమలు పరచలేదని అన్నారు. 2 నెలలు గడుస్తున్నప్పటికి ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కాకపోవడంతో కార్మికులు నిరాశకు గురౌతున్నారన్నారు. తక్షణం ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు చెల్లించాలని, పంచాయితీ సిబ్బంది బకాయి వేతనాల చెల్లింపుకై రాష్ట్ర ప్రభుత్వం 2025 జనవరి 18న రూ.149 కోట్లను విడుదల చేసింది.ఆ మేరకు అన్ని జిల్లాలకు నిధులు విడుదల చేయడం జరిగింది కానీ పంచాయితీల నుండి పంపిన చెక్కులు ఎసిటిఓలలో నిలిచిపోయి కార్మికులకు




వేతనాలు అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. పంచాయితీల అకౌంట్ నుండి వేతనాలు చెల్లిందేందుకు వీలులేకుండా పంచాయితీల బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేయడం వల్ల కార్మికులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా కార్మికుల వేతనాలకు బడ్జెట్ కేటాయించాలని,ఎస్టీఓలలో నిలిచిపోయిన వేతనాల బిల్లులను రిలీజ్ చేయించాలని, పంచాయితీల బ్యాంక్ భాగాల ఫ్రీజింగ్ను ఎత్తివేయాలని,కార్మికులకు తక్షణమే వేతనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మహిళలు శక్తి సామర్థ్యాలను నిరూపించుకొని అన్ని రంగాల్లో రాణించాలి

## కస్తూరిబా కళాశాల ప్రిన్సిపల్ కె రమాకుమారి

తిరుమలాయపాలెం, మార్చి 7, ప్రజా జ్యోతి :

మహిళలు శక్తి సామర్థ్యాలను నిరూపించుకొని అన్ని రంగాల్లో రాణించాలని మహిళా దినోత్సవ సందర్భంగా మాట్లాడుతున్న కస్తూర్బా కళాశాల ప్రిన్సిపాల్ రమాకుమారి పిలుపు, తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ యొక్క సభకు అయిద్వ మండల కార్యదర్శి వేగనాటి మంగతాయా అధ్యక్షత వహించారు ముఖ్య తిధిగా కళాశాల ప్రిన్సిపాల్ రమాకుమారి పాల్గొని ప్రసంగించారు ఐద్వా జిల్లా నాయకురాలు దొండేటి సుగుణమ్మ పాల్గొన్నారు వీరు మాట్లాడుతూ మహిళా వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించినప్పుడే ఈ దేశం అభివృద్ధి చెందుతుందని మహిళలు శక్తి సామర్థ్యాలను నిరూపించుకొని అన్ని రంగాల్లో రాణించాలని అందుకు సమాజం అంతా కూడా సహకరించాలని వారు పిలుపునిచ్చారు మహిళలు యాక్టరు , డాక్టరు, లాయరు, కలెక్టర్ ఏది సాధించాలన్న కష్టపడి చదువుకోవాలని తెలియజేశారు, మహిళలు అన్ని రంగాలలో వ్యవసాయంలో తో పాటు ప్రతి పనిలో కూడా కష్టపడి పని చేసేది మహిళలని పురుషులతో సమానంగా వారి హక్కులు సాధించుకోవడం కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి వేగినాటి మంగతాయి, జిల్లా నాయకురాలు దొండేటు సుగుణమ్మ, భింగి నాగమణి, ఇప్పుల పుష్పవతి, రావుల నాగలక్ష్మి, కాంతమ్మ, శిరీష, నాగస్వర్ణ, షబానా, నిరోషా, కొమ్ము శ్రీను, తుళ్లూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్స్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలి.

**పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ డిమాండ్.**



**తిరుమలాయపాలెం, మార్చి 7, ప్రజా జ్యోతి :**

పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ తక్షణమే డిగ్రీ విద్యార్థులకు విడుదల చేయాలని పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15నెలలు గడుస్తున్నా ఇంతవరకు విద్యార్థులకు పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థులను మానసికంగా ఒత్తిడి గురి చేస్తూ ఉన్న పరిస్థితి కనపడతు ఉంది. వివిధ రకాల ఫీజులు, బకాయిలు చెల్లించలేదని కాకతీయ విశ్వవిద్యాలయం లోని 112 ప్రైవేట్ కాలేజీలకు చెందిన విద్యార్థులు పరీక్ష ఫలితాలు నిలిపివేసింది. ఫీజులు చెల్లించేంతవరకు ఫలితాలను వెల్లడించబోమని తెల్చి చెప్పిన పరిస్థితి కాకతీయ యూనివర్సిటీ లో కొనసాగుతుంది. దాదాపు ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన 80 వేల మంది విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్ విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వారు అన్నారు కనీసం వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో విద్య రంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్ విడుదల చేయకపోతే అసెంబ్లీని అడ్డుకుంటామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ప్రజా జ్యోతి కథనానికి స్పందించిన అధికారులు

**కల్లూరు,మార్చి 07(ప్రజా జ్యోతి):**


ప్రజాజ్యోతి

06 Mar 2025 - Page 1

స్త్రీనిధి రుణాలు గోల్‌మాల్..

ఐకెపి కార్యాలయంలో కోట్ల రూపాయల స్త్రీనిధి రుణాలు గోల్మాల్ పై ప్రజా జ్యోతి కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. ఖమ్మం జిల్లా కల్లూరు వెలుగు కార్యాలయంలో స్త్రీనిధి రుణాల అవకతవకలపై ప్రాజెక్ట్ డైరెక్టర్ విచారణకు ఆదేశించడంతో అసిస్టెంట్ డిఆర్డిఏ ఎండి నూరుద్దీన్,స్త్రీనిధి రీజినల్ మేనేజర్ రవీంద్ర నాయక్ వెలుగు కార్యాలయంలో విచారణ జరిపారు. మండలంలో ఉన్న 45 వివో లకు సంబంధించిన రికార్డులను క్షుణంగా పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని,మండల వ్యాప్తంగా జిల్లా అధికారుల ఆదేశాలతో సమగ్ర ఆడిట్ లు నిర్వహించి సంఘ సభ్యులకు అన్యాయం జరగకుండా రుణాల అవకతవకల విషయంలో రికవరీ కొరకు చర్యలు చేపడతామని అన్నారు. ప్రతి సంఘ సభ్యురాలు నష్టపోకుండా చూడటమే మా బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం బీరవెల్లి రాంబాబు పాల్గొన్నారు.



# మహిళల దినోత్సవ శుభాకాంక్షలు

## ముకుంద చారిటబుల్ ట్రస్ట్ ఎండి చెరుకూరి రాజి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

శనివారం మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భంగా ప్రపంచంలో ఉన్న మహిళలందరికీ ముకుంద చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ చెరుకూరి రాజి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు ద్రోహింస మహిళలపై చులకన భావం వీటన్నిటిమీద పోరాడి ఆడదంటే అబలా కాదు ఆదిశక్తి అని నిరూపించాలని ఆమె అన్నారు



# న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) వర్ధంతి సభ జయప్రదం చేయండి

తిరుమలాయపాలెం, మార్చి 7, ప్రజా జ్యోతి : భారత విప్లవోద్యమ నేత ప్రతిఘటన పోరాట యోధుడు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అమరుడు రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) తొమ్మిదవ వర్ధంతి మార్చి 11న ఖమ్మం భక్త రామదాసు కలక్షేత్రంలో సభను జయప్రదం కోరుతూ తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో గోడ పత్రికల ఆవిష్కరణ, గ్రామంలో ప్రదర్శన అనంతరం జరిగిన సదస్సులో న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అధ్యక్షతన పార్టీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ విప్లవోద్యమ నాయకుడు చారు ముసిందార్ నాయకత్వంలో ఆ రాజకీయాలకు ప్రభావితమై తన డిగ్రీ మూడవ సంవత్సరం చదువును వదిలేసి అజ్ఞాత జీవితం చేపట్టాడు కామ్రేడ్ రవన్న అప్పటినుండి పార్టీకి మూలస్తంభంగా నిలబడినటువంటి వ్యక్తి కామ్రేడ్ రవన్న అని ఆ తర్వాత 1972లో భారత విప్లవోద్యమ నేత చంద్రపుల్లారెడ్డి నాయకత్వంలో పనిచేసే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నాటి నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ వరకు 2016 మార్చి 9న చనిపోయే నాటికి పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడని 47 సంవత్సరాలు కఠినా కఠోర రహస్య జీవితాన్ని కొనసాగించాడని నాటినుండి తను చనిపోయే వరకు భౌతిక వాదాన్ని పార్టీ శ్రేణులలో ఒక టీచర్ లా నేర్పేవాడని పార్టీ ఐక్యత కొరకు అనేక సందర్భాలలో అంతరంగికంగా చర్చలు జరిగే సందర్భంలో దృఢంగా నిలబడ్డాడని వారు అన్నారు భారత విప్లవోద్యమంలో




అనేకమంది విప్లవ వీరులు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా త్యజించారు. అలాంటి వారి గొప్ప ఆశయాలను సాధించేంతవరకు మనమంతా అవిరామంగా పోరాడాలని వారి స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలని రేపు మార్చి 11న ఖమ్మం లో జరిగే కామ్రేడ్ రవన్న తొమ్మిదవ వర్ధంతి సభను జయప్రదం చేయవలసిందిగా ప్రజానీకానికి పిలుపునివ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో మండల నాయకులు గొర్రెపాటి వీరస్వామి, బింగి శీను, ఆదెపు నగేష్, వల్లపు భిక్షం, డి.శంకర్, వి. రవి, రామకృష్ణ బిల్లా తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి చే తురకగూడెంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



కూసుమంచి మార్చి 07 ప్రజా జ్యోతి

మండలంలోని తురకగూడెం గ్రామంలో శుక్రవారం నాడు పాలేరు ఎమ్మెల్యే రాష్ట్ర పౌర సంబంధాల రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేని శ్రీనివాస్ రెడ్డి సిసి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బుర్ర మమత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి పొంగిలేటి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం అనునిత్యం పనిచేస్తున్నారని అన్ని గ్రామాలకు సిసి రోడ్డు నిర్మించడమే కాక త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు పలువురు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిసిడివో తులసి కూసుమంచి కేజీబీవీ పరిశీలన

కూసుమంచి మార్చి 07 ప్రజా జ్యోతి

మండల కేంద్ర సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను శుక్రవారం జి సి డి వో తులసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో కలిసి మాట్లాడుతూ భోజనం వసతులు ఆరోగ్యం మొదలైన విషయాలను విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె విద్యార్థినీలకు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాగమయి

కల్లూరు,మార్చి 07(ప్రజా జ్యోతి):



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ మహిళలందరికీ ఎమ్మెల్యే రాగమయి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు మగవారితో సమానంగా పోటీపడుతూ అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని,సమస్యని ఎదుర్కొనే ధైర్యం అలవర్చుకోవాలని,మహిళలకు నిజమైన సాధికారత వచ్చినప్పుడే దేశం కూడా అభివృద్ధి పథంలో నడుస్తుందని నమ్ముతూ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మహిళల పురోభివృద్ధికై ప్రాధాన్యత ఇస్తూ ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ ఉందని అన్నారు.నేను కూడా ఒక మహిళగా నియోజకవర్గ మహిళల,అభివృద్ధికి కృషి చేయడానికి అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

## ఇందిరమ్మ మోడల్ ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే రాగమయి

కల్లూరు మార్చి 07 (ప్రజా జ్యోతి) :

మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి నిర్మించిన మోడల్ హౌస్ ను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి శుక్రవారం పరిశీలించారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు గొప్ప వరమని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రావు కల్లూరు కేన్ డెవలప్మెంట్ చైర్మన్ కాప్రాల నరేంద్ర,ఆళ్లకుంట నరసింహారావు,పరిమి భరత్,మట్టా రామకృష్ణ శివ నాయక్ మిమిక్రీ కిషోర్,రవి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

కల్లూరు మార్చి 07(ప్రజా జ్యోతి ) :

మండల కేంద్రంలోని మధిర రోడ్డులో నివాసం ఉండే ఇమ్మడిశెట్టి మురళి ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.వ్యాపారం నడవక, కుటుంబ ఖర్చులు గడవక, ఆర్థికంగా కొంతమేర నష్టపోయి మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు. భార్య ఇమ్మడిశెట్టి కోటేశ్వరి ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఎస్సై హరిత పేర్కొన్నారు.

## మహిళల దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు

కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



శనివారం మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ మహిళలంతా సాధికారతను సాధించి అన్ని రంగాలలో ఉన్నత స్థితిని అందుకోవాలని ఏ సమస్యలు వచ్చినా ఎదుర్కొనే ధైర్యంను అలవర్చుకోవాలని కోరుకుంటూ ఈ సందర్భంగా మహిళామణులు అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహిళల దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు

కాంగ్రెస్ పార్టీ ఓబిసి రాష్ట్ర వైస్ చైర్మన్ ఆదపా హారిక నాయుడు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి




శనివారం మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఓబిసి రాష్ట్ర వైస్ చైర్మన్ ఆదపా హారిక నాయుడు మాట్లాడుతూ మహిళలంతా సాధికారతను సాధించి అన్ని రంగాలలో ఉన్నత స్థితిని అందుకోవాలని ఏ సమస్యలు వచ్చినా ఎదుర్కొనే ధైర్యంను అలవర్చుకోవాలని కోరుకుంటూ ఈ సందర్భంగా మహిళామణులు అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహిళల దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు

రైల్వే ఇన్స్పెక్టర్ అంజలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శనివారం మార్చి 8



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రైల్వే ఇన్స్పెక్టర్ అంజలి మాట్లాడుతూ మహిళలంతా సాధికారతను సాధించి అన్ని రంగాలలో ఉన్నత స్థితిని అందుకోవాలని ఏ సమస్యలు వచ్చినా ఎదుర్కొనే ధైర్యంను అలవర్చుకోవాలని కోరుకుంటూ ఈ సందర్భంగా మహిళామణులు అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.